

BK YADAV FOUNDATION


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
మే 3, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## కాంగ్రెస్‌కు మళ్లీ అధికారం కల్ల

రెండున్నరేళ్ల పాలనలో అవినీతి అడ్డగోలుగా పెరిగింది

వాళ్ల స్కాంలను చూసి ప్రజలు మరో 20 ఏళ్లు ఓటేయరు

కేంద్రం గ్యాస్ ధరలు పెంచినందుకు నిరసనలు తెలపాలి

పార్టీ రంగారెడ్డి జిల్లా నేతలతో సమీక్షలో కేటీఆర్

రంగారెడ్డిజిల్లా: 'రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో భూ కుంభకోణాలు, అరాచకాలు మినహా ప్రజలకు చేసిందేమీ లేదు. ఆ పార్టీ అరాచకాలు చూసి ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారు. ప్రజలు వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు వేసే అవకాశం లేదు. ఆ పార్టీ మరో 20 ఏళ్ల వరకు అధికారంలోకి రావడం కల్ల'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్ అవినీతి అడ్డగోలుగా పెరిగిపోయింది.



2లో

## చంద్రబాబుకు అమరావతిపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదు: విడదల రజిని



కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదన్న రజిని

అమరావతి నిర్మాణం పేరుతో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతోందని ఆరోపణ

జగన్ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని వ్యాఖ్య

కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజని నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతిలోని అద్దాల మేడలపై ఉన్న ప్రేమ సామాన్య ప్రజలపై లేదని ఆమె మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక కనీసం ఒక్క కొత్త పెన్షన్ అయినా ఇచ్చారా అని ప్రశ్నించిన ఆమె, జగన్ హయాంలో 66 లక్షలకు పైగా ఉన్న పెన్షన్లలో ఇప్పుడు ఏకంగా 6 లక్షల



## 'పది' రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ దరఖాస్తులకు 7 వరకు గడువు

అమరావతి: పదో తరగతి పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాల రీ--కౌంటింగ్, రీ--వెరిఫికేషన్ కోరే విద్యార్థులు ఈ నెల ఏడో తేదీలోగా తమ పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని

## ముందస్తుగా నైరుతి పవనాలు..

త్వరగా నిష్క్రమణపై చెప్పలేమన్న ఐఎండీ



## ఉద్యోగులకు సీఎం రేవంత్ వరాలు..

పీఆర్సీపై కీలక ఆదేశాలు

ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు కీలక హామీలు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

జూన్ 1 నాటికి హెల్త్ కార్డులు, 100 రోజుల్లో రూ.6000 కోట్ల బకాయిల చెల్లింపు

వేతన సవరణపై పీఆర్సీ నివేదికను వెంటనే ఇవ్వాలని ఆదేశాలు

ప్రభుత్వ నిర్ణయాలతో మే 5న తలపెట్టిన ధర్నాను విరమించుకున్న ఉద్యోగ సంఘాలు

ఉద్యోగుల సమస్యల పరిష్కారం తమ బాధ్యత అని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి



తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు కీలకమైన శుభవార్తలు చెప్పారు.

## సింగపూర్ పర్యటనకు ఏపీ బెస్ట్ టీచర్లు...

మంత్రి నారా లోకేష్ స్పందన

శిక్షణ కోసం సింగపూర్‌కు 37 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్‌లో 5 రోజుల ప్రత్యేక కార్యక్రమం

ఆధునిక బోధన పద్ధతులపై టీచర్లకు శిక్షణ

ఉపాధ్యాయులు అభివృద్ధి చెందితే తరగతి గది మారుతుందన్న మంత్రి లోకేష్

2లో



ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 37 మంది ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయులను

## హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

గత కొంతకాలంగా పవన్ కు అనారోగ్య సమస్యలు

ఇటీవలే హైదరాబాద్‌లో శస్త్రచికిత్స

హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన చంద్రబాబు

శస్త్రచికిత్స నేపథ్యంలో తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచన

తన నివాసానికి వచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన పవన్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం చంద్రబాబు జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు



## ఎగ్జిట్ పోల్స్ వెనుక కుట్ర


స్టాక్ మార్కెట్‌ను తారుమారు చేయడానికి సాధనంగా వాడుకుంటున్నారు

అసెంబ్లీ ఎన్నికల్లో 200కుపైగా సీట్లు గెల్చుకుంటాం

బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ధీమా

కోల్‌కతా: ఎగ్జిట్ పోల్స్ పేరుతో స్టాక్ మార్కెట్‌ను తారుమారు చేసే కుట్ర సాగిస్తున్నారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మమతా బెనర్జీ ధ్వజమెత్తారు.

2లో



## దేశవ్యాప్తంగా నేడు నీట్ పరీక్ష

మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 వరకు నిర్వహణ

ఫుల్ షర్టు, షూస్, హైహీల్స్ నిషేధం

రాష్ట్రం నుంచి 73 వేల మంది హాజరయ్యే అవకాశం

కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన యంత్రాంగం

హైదరాబాద్: వైద్య విద్యలో ప్రవేశాలకు నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్--యూజీ) ఆదివారం జరగనుంది.

2లో



2లో

## ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీజేపీ ప్రచార జోరు

మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ

గోడపై నినాదాలు రాసి ప్రచారం ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

స్వయంగా కమలం పువ్వు గుర్తును చిత్రించిన కిషన్ రెడ్డి

కార్యకర్తల్లో ఉత్సాహం కనిపిస్తోందన్న కేంద్రమంత్రి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో భారతీయ

# వృద్ధాశ్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**- నిరుపేదల ఆకలి తీర్చడమే మా ప్రధాన లక్ష్యం - కపిల్ కుమార్ అగర్వాల్**







వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

వనస్థలిపురంలో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద పిల్లలు మరియు వృద్ధాశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, నిరుపేదల ఆకలి తీర్చడమే ఆ ప్రధాన లక్షణం అని తెలిపారు. నిరుపేద పిల్లల, వృద్ధుల ఆకలి తీర్చడంలో ఉన్న సంతృప్తి మరి ఎక్కడా లేదని తెలిపారు. ఈ కార్యక్రమాలలోనూ కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా, ఇతర సభ్యులు పాకా సతీష్ యాదవ్, సంజయ్ ధనావత్, సునీల్ దరాడే మరియు కాళీ లోకేష్ తదితరులు అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు

# హెచ్ పి వి టీకా తీసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ ను నివారించవచ్చు- సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్

**- ప్రతి గ్రామంలో అమ్మాయిలకు టీకా ఇప్పించాలని విజ్ఞప్తి**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి డిస్టిక్ హాస్పిటల్ లో తాజ్ పూర్ గ్రామానికి చెందిన అర్హులైన అమ్మాయిలకు ఈరోజు సెర్వికల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) వ్యాక్సిన్ ఇప్పించారు. ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ క్యాంపెయిన్ కు స్వయంగా తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష -శ్రీనివాస్ స్వయంగా అర్హులైన లబ్ధిదారుల వెంట వచ్చే ఇప్పించారు మొత్తం గ్రామంలో ఉన్న అందరూ అమ్మాయిలకు ఈ వ్యాక్సిన్ ఇప్పించారు ఆమె మాట్లాడుతూ ప్రధానంగా హ్పూఎ (హ్యూమన్ పాపిల్లోమావైరస్) ఇన్ఫెక్షన్ వల్ల కలిగే క్యాన్సర్లను నిరోధించే అత్యంత సురక్షితమైన టీకా. ఇది ప్రతి ఒక్క గ్రామంలోని అమ్మాయిలకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ ,సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే ఈ వ్యాక్సిన్ అర్హులైన లబ్ధిదారులకు ప్రతిరోజు జిల్లా హాస్పిటల్ లో అందుబాటులో ఉంటుందని ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులు మరియు వారి తల్లిదండ్రులు స్థానిక ఆశ కార్యకర్త బింగి. అరుణ పాల్గొన్నారు

# ఘనంగా బొంగు రక్షిత్ గౌడ్ జన్మదిన వేడుకలు

**- హాజరైన - తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు**

**- రక్షిత్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తండ్రి బొంగు వెంకటేష్ గౌడ్**



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ కుమారుడు బొంగు రక్షిత్ గౌడ్ జన్మదినం సందర్భంగా రక్షిత్ గౌడ్ కు కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన. రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు పాకాల నరసింహ, ఎన్టీఆర్ నగర్ డివిజన్ అధ్యక్షులు సంపత్ ప్రసాద్, తదితరులు పాల్గొని. రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ కుమారుడు రక్షిత్ గౌడ్ 19వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టి ఆర్ పి నాయకులు కేక్ కట్ చేయించి రక్షిత్ గౌడ్ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# కాంగ్రెస్‌కు మళ్లీ అధికారం కల్ల



అన్ని అంశాల్లోనూ కాంగ్రెస్ పార్టీ కమిషన్లు, కాసుల కక్కుర్తి కోసమే చూస్తుంది. మంత్రులే స్వయంగా రంగారెడ్డి జిల్లాలో భూముల ఆక్రమణతోపాటు మైనింగ్ కుంభకోణాలకు పాల్పడుతున్న పరిస్థితి నెలకొంది. అడ్డగోలుగా హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాలను మోసం చేసింది'అని దుయ్యబట్టారు. శనివారం నందినగర్‌లోని తన నివాసంలో ఉమ్మడి రంగారెడ్డిజిల్లా నేతలతో కేటీఆర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలతోపాటు పార్టీని బలోపేతం చేసే దిశగా చేపట్టాల్సిన కార్యాచరణ, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎక్కడికక్కడ నిరసనలు: 'ఒకవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ఈ విధంగా ఉంటే, మరోవైపు కేంద్రంలోని బీజేపీ అనేక ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటోంది. వాణిజ్య సిలిండర్ ధరను ఏకంగా రూ.వెయ్యి పెంచింది. అడ్డగోలుగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుకుంటూ వస్తున్న బీజేపీ నిర్వాకం వల్ల ప్రజలపై తీవ్ర భారం పడుతోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ అడ్డగోలు నిర్ణయాలపై బీజేపీకి వ్యతిరేకంగా ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు చేపట్టాలి. మరోసారి ఈ ధరలు పెంచకుండా ఉండేందుకు ప్రజలను జాగృతం చేయాలి'అని కేటీఆర్ పేర్కొన్నారు. త్వరలో జరగనున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, తర్వాత జరిగే కమిటీల నిర్మాణంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను కేటీఆర్ పార్టీ నేతలకు వివరించారు. 'రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో బీఆర్ఎస్ చురుకైన పాత్ర పోషించబోతోంది. కాంగ్రెస్, బీజేపీ చేసే అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది. ప్రతీ ఒక్క యువతీ, యువకుడికి ఓటు హక్కు కల్పించాలి. కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లు నమోదు చేయకుండా చూడాలి. కాంగ్రెస్, బీజేపీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా ఓట్లు తొలగించే ప్రమాదం ఉంది. ప్రజల ఓటు హక్కుకు బాధ్యతగా భరోసాగా నిలవాల్సిన అవసరం ఉంది. దీంతోపాటు త్వరలో మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ఆ ఎన్నికలకు సమాయత్తం కావాలి'అని కేటీఆర్ చెప్పారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డితోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# సింగపూర్ పర్యటనకు ఏపీ బెస్ట్ టీచర్లు...

ప్రత్యేక శిక్షణ కోసం సింగపూర్‌కు పంపింది. ఈ బృందం సింగపూర్ పర్యటనకు వెళ్లడం పట్ల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఉపాధ్యాయులు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్‌లో ఐదు రోజుల పాటు జరిగే ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆధునిక బోధన పద్ధతులు, విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనను (క్రిటికల్ థింకింగ్) పెంపొందించడం, విద్యార్థి కేంద్రిత బోధన వంటి అంశాలపై వీరికి లోతైన అవగాహన కల్పించనున్నారు. ప్రపంచ స్థాయి ఉత్తమ విద్యా విధానాలను నేర్చుకుని, వాటిని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని మంత్రి లోకేష్ వివరించారు. "ఉపాధ్యాయులు అభివృద్ధి చెందితేనే తరగతి గది రూపాంతరం చెందుతుంది" అనే బలమైన ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. ఈ అంతర్జాతీయ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల నైపుణ్యాలు మెరుగుపడి, రాష్ట్ర విద్యా వ్యవస్థ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'పది' రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ దరఖాస్తులకు 7 వరకు గడువు

ఎస్ఎస్‌సీ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రీకౌంటింగ్‌కు రూ .500, రీ--వెరిఫికేషన్‌కు సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున రుసుము చెల్లించాలని పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి జవాబు పత్రాలను రీ--వెరిఫికేషన్ కోసం పాఠశాల లాగిన్‌తో పాటు వాట్సప్ గవర్నెన్స్(మన మిత్ర)ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవడానికి వీలు కల్పించినట్టు తెలిపారు.

# ఎగ్జిట్ పోల్స్ వెనుక కుట్ర

అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ 200కు పైగా సీట్లు గెల్చుకోవడం తథ్యమని మరోసారి ధీమా వ్యక్తం చేశారు. ఆమె శనివారం పార్టీ నేతలు, కార్యకర్తలు, కౌంటింగ్ ఏజెంట్లతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా క్షేత్రస్థాయిలో అవిశ్రాంతంగా పని చేశారంటూ వారిని ప్రశంసించారు. టీఎంసీ గెలుపును ఎవరూ ఆపలేరని ఉద్ఘాటించారు. కచ్చితంగా 200 సీట్లకుపైగా సొంతం చేసుకోబోతున్నామని వెల్లడించారు. స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేయడానికి ఎగ్జిట్ పోల్స్‌ను ఒక సాధనంగా వాడుకుంటున్నారని మమతా బెనర్జీ మండిపడ్డారు. 2021, 2024లోనూ ఇలాంటి కుతంత్రమే సాగించారని దుయ్యబట్టారు. ఇప్పుడు కూడా అదే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. బెంగాల్‌లో భారీగా కేంద్ర బలగాలను మోహరించడాన్ని, బలగాల దుందుడుకు వైఖరిని తప్పుపట్టారు. ఇది తమ పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న క్రూరత్వంగా అభివర్ణించారు. ఓటర్లను, ముఖ్యంగా మహిళలను భయపెట్టడానికి బీజేపీ కేంద్ర బలగాలను వాడుకుంటోందని టీఎంసీ ప్రధాన కార్యదర్శి, డైమండ్ హార్బర్ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. జవాన్లు ప్రతి గ్రామంలోకి, వీధిలోకి వెళ్లి మహిళలపై దాడి చేశారని, పిల్లలను కూడా వదల్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీడియాలోని ఒక వర్గం కూడా వారికి సహకరిస్తోందని విమర్శించారు. ఇదిలా ఉండగా, వర్చువల్ భేటీ ముగిసిన తర్వాత మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

# ముందస్తుగా నైరుతి పవనాలు..

న్యూఢిల్లీ, మే 2: ఎండలతో అల్లాడుతున్న పౌరులకు భారత వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. సాధారణంగా వచ్చే దానికన్నా ముందే ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు భారత్‌ను పలకరిస్తాయని తెలిపింది. ఈ నెల 14-16 తేదీల మధ్య నైరుతి రుతు పవనాలు అండమాన్ వచ్చే సూచనలున్నాయని వెల్లడించింది. పలు రీజియన్లలో సాధారణం కంటే అధిక స్థాయిలో వేడి గాలుల దినాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, దేశంలోని మరికొన్ని చోట్ల ఈ నెలలో సాధారణ స్థాయి కంటే ఎక్కువగా వర్షపాతం నమోదవుతుందని వెల్లడించింది. గుజరాత్ లోని సౌరాష్ట్ర, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని దక్షిణ ప్రాంతాలు, ఉత్తర ఉత్తర ప్రదేశ్, బీహార్, తమిళనాడు, ఒడిశా సహా కోస్తా రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ స్థాయిలో వడగాల్పులు వీస్తాయని తెలిపింది. దేశంలో రాత్రి పూట సాధారణం కంటే ఎక్కువ నమోదు కావచ్చునని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించినా, ముందుగానే నిష్క్రమిస్తాయని చెప్పలేమన్నారు.

# ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీజేపీ ప్రచార జోరు

జనతా పార్టీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి గోడలపై నినాదాలు రాసి అందరినీ ఆశ్చర్యపరిచారు. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ఈ ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ నెల 10వ తేదీన సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాని మోదీ పాల్గొనే భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు ప్రజలను ఆహ్వానిస్తూ "ఛలో పరేడ్ గ్రౌండ్స్" అంటూ కిషన్ రెడ్డి స్వయంగా కుంచె పట్టి గోడపై రాశారు. అనంతరం బీజేపీ ఎన్నికల గుర్తు అయిన కమలం పువ్వును కూడా ఆయనే చిత్రించడం విశేషం. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ అభివృద్ధి, పురోగతి దార్శనికతపై ప్రజలు, కార్యకర్తలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని, వారి ఉత్సాహమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి స్వయంగా వాల్ రైటింగ్ చేస్తున్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# ఆర్టీసీ బస్ స్టేషన్ లో చలివేంద్రం ప్రారంభం






వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది మే 02

చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ లో శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం రోజున ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ యజమాని కృష్ణ రామ్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా బస్ స్టేషన్ ప్రాంగణంలో వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రయాణికుల దప్పిక తీర్చేందుకు తాము ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం చేపడతామని తెలిపారు.వ్యాపారంతో పాటు తాము సమాజ సేవలోను ముందు ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కంట్రోలర్లు బొప్పని ఆనందరావు, యాదయ్య, స్థానికులు కాసుల రఘు, ముత్యాల హనుమంత రెడ్డి, రాజేష్, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు..

# ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

### జోనల్ కమీషనర్ వికాస్ మహతో ని కలసి వినతి పత్రం అందజేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి



ఎల్బీనగర్ 2 మే :ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోసం తగిన నిధులు మంజూరు చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని ఇటీవల మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ అభివృద్ధి కోసం అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌కు లేఖ రాశారు.ఈ సందర్భంగా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో ని జక్కిడి శివచరణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి లేఖను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం కొంతకాలంగా పలు మౌలిక సదుపాయాల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటోందని, వాటిని అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని కమిషనర్ ని కోరారు.నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిధుల మంజూరుకు చర్యలు తీసుకున్న మంత్రి శ్రీధర్ బాబు కి, జోనల్ కమీషనర్ వికాస్ మహతో కి ఈ సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నాంచారమ్మ జాతరలో కేంద్ర గిరిజన కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ దర్శనం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 2 : యాదాద్రి భువనగిరి జిల్లాలోని పిలాయిపల్లి గ్రామంలో వైభవంగా జరుగుతున్న శ్రీ శ్రీ ఎరుకల నాంచారమ్మ జాతర సందర్భంగా కేంద్ర గిరిజన కమిషన్ గౌరవ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ఢిల్లీ నుండి ప్రత్యేకంగా విచ్చేసి, స్వయంభూ శ్రీ నాంచారమ్మ దేవతను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎరుకల నాంచారమ్మ అమ్మవారు మహిమాన్వితమైన దేవతగా భక్తులలో అపారమైన విశ్వాసాన్ని సంపాదించుకున్నారని అన్నారు. పురాణాల ప్రకారం, ఏడుకొండలపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామికి జాతకం చెప్పిన దేవతగా నాంచారమ్మను భావిస్తారని పేర్కొన్నారు. అలాంటి పవిత్ర దేవతను దర్శించుకోవడం తనకు దక్కిన అరుదైన భాగ్యమని ఆయన అభివర్ణించారు.ఈ జాతరకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ మరియు దేశంలోని పలు రాష్ట్రాల నుండి భారీగా భక్తులు తరలివస్తున్నారని, అమ్మవారిని దర్శించుకున్న వారి కోరికలు నెరవేరుతున్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు.భక్తుల సౌకర్యార్థం తాగునీటి సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, మెరుగైన రహదారి వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. దీనిపై రెవెన్యూ, విద్యుత్, నీటిపారుదల, ఆర్ ఓ బి శాఖల అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది పి.వి. రమణ, గ్రామ సర్పంచ్, వివిధ శాఖల అధికారులు, ఎరుకల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. జాటోత్ హుస్సేన్ నాయక్‌కు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ జాతర భక్తి, సాంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందని ప్రముఖ న్యాయవాది పి.వి. రమణ పేర్కొన్నారు.

# వారం రోజుల్లో బంగారం ధర ధమాల్.. ఒకేసారి ఎంత తగ్గిందంటే..?



గత వారం రోజుల్లో బంగారం ధర తగ్గింది. ఏకంగా రూ.వెయ్యి మేర పడిపోగా.. సిల్వర్ రేట్లు మాత్రం పెరిగాయి. యూఎస్ డాలర్ బలపడటం, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై అనిశ్చితి నెలకొనడంతో రేట్లు తగ్గుతున్నాయి. మరికొద్ది రోజుల పాటు పతనం కొనసాగే అవకాశముంది.గత వారం రోజులుగా బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు నమోదువుతున్నాయి. గోల్డ్ రేట్లు తగ్గుతుండగా.. వెండి రేట్లు మాత్రం పెరుగుతున్నాయి. ఇలా ఈ రెండు లోహాల వద్ద భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. గత వారం రోజుల్లో 10 గ్రాముల బంగారం ధర రూ.1260 తగ్గగా.. వెండి ధర రూ.5 వేలకుపైగా పెరిగింది. ఈ రెండు లోహాల మధ్య ఉన్న డిమాండ్ కారణంగా ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వెండికి ఆభరణంగానే కాకుండా పారిశ్రామిక అవసరాల కోసం ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్ల ఏర్పాటులో వెండి వినియోగిస్తున్నారు. దీంతో వెండికి పారిశ్రామికంగా డిమాండ్ పెరిగినట్లు చెబుతున్నారు.పతనమైన బంగారం ధరలువారం ప్రారంభంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,53,070 వద్ద ఉండగా.. మే 2 నాటికి రూ.1,51,810కి పతనమైంది. అంటే వారం రోజుల్లో రూ.1260 తగ్గింది. ఏప్రిల్ 29వ తేదీన ఒకేసారి రూ.1.50 లక్షల మార్క్ కంటే దిగువకు పడిపోయింది. ఆ తర్వాత మళ్లీ స్వల్పంగా పుంజుకుంది. ఇక వెండి ధరలు మాత్రం భిన్నంగా ఉన్నాయి. బంగారం తగ్గుతుండగా.. వెండి ధరల్లో మాత్రం పెరుగుదల నమోదవుతోంది. గత వారంలో వెండి ధర రూ.5060 పెరిగింది. ఏప్రిల్ 26న కిలో వెండి రూ.2,46,110గా ఉండగా.. మే 2 నాటికి రూ.2,51,170కి పెరిగింది. అయితే ఈ ఏడాది జనవరిలో గోల్డ్, సిల్వర్ ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. 10 గ్రాముల బంగారం ధర రూ.1.80 లక్షల వద్ద ఉండగా.. వెండి ధర కిలో రూ.4 లక్షలు దాటింది.కారణాలు ఇవే..ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై ఆందోళనల క్రమంలో గత వారంలో బంగారం ధరలు 0.81 శాతం తగ్గాయి. అమెరికా-ఇరాన్ మధ్య చర్చల్లో పురోగతి లేకపోవడం, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల కోతలపై అంచనాలను తగ్గించడం పసిడిపై ఒత్తిడి పడింది. ఇక ముడి చమురు ధరలు పెరగడం, డాలర్ బలపడటంతో బంగారం ధరలు తగ్గుతున్నాయి. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు ప్రారంభమైన దగ్గర నుంచి ధరలు 14 శఆతం పడిపోయాయి. ఇక హర్మూజ్ జలసంధి ఆందోళనలు కొనసాగడం, చమురు సరఫరాలో అంతరాయాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల క్రమంలో పసిడి ధరలు తీవ్రమైన హెచ్చుతగ్గులకు లోనవుతోంది.గత వారం రోజుల్లో బంగారం ధర తగ్గింది. ఏకంగా రూ.వెయ్యి మేర పడిపోగా.. సిల్వర్ రేట్లు మాత్రం పెరిగాయి. యూఎస్ డాలర్ బలపడటం, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై అనిశ్చితి నెలకొనడంతో రేట్లు తగ్గుతున్నాయి. మరికొద్ది రోజుల పాటు పతనం కొనసాగే అవకాశముంది.గత వారం రోజులుగా బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు నమోదువుతున్నాయి. గోల్డ్ రేట్లు తగ్గుతుండగా.. వెండి రేట్లు మాత్రం పెరుగుతున్నాయి. ఇలా ఈ రెండు లోహాల వద్ద భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. గత వారం రోజుల్లో 10 గ్రాముల బంగారం ధర రూ.1260 తగ్గగా.. వెండి ధర రూ.5 వేలకుపైగా పెరిగింది. ఈ రెండు లోహాల మధ్య ఉన్న డిమాండ్ కారణంగా ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వెండికి ఆభరణంగానే కాకుండా పారిశ్రామిక అవసరాల కోసం ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్ల ఏర్పాటులో వెండి వినియోగిస్తున్నారు. దీంతో వెండికి పారిశ్రామికంగా డిమాండ్ పెరిగినట్లు చెబుతున్నారు. పతనమైన బంగారం ధరలువారం ప్రారంభంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,53,070 వద్ద ఉండగా.. మే 2 నాటికి రూ.1,51,810కి పతనమైంది. అంటే వారం రోజుల్లో రూ.1260 తగ్గింది. ఏప్రిల్ 29వ తేదీన ఒకేసారి రూ.1.50 లక్షల మార్క్ కంటే దిగువకు పడిపోయింది. ఆ తర్వాత మళ్లీ స్వల్పంగా పుంజుకుంది. ఇక వెండి ధరలు మాత్రం భిన్నంగా ఉన్నాయి. బంగారం తగ్గుతుండగా.. వెండి ధరల్లో మాత్రం పెరుగుదల నమోదవుతోంది. గత వారంలో వెండి ధర రూ.5060 పెరిగింది. ఏప్రిల్ 26న కిలో వెండి రూ.2,46,110గా ఉండగా.. మే 2 నాటికి రూ.2,51,170కి పెరిగింది. అయితే ఈ ఏడాది జనవరిలో గోల్డ్, సిల్వర్ ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. 10 గ్రాముల బంగారం ధర రూ.1.80 లక్షల వద్ద ఉండగా.. వెండి ధర కిలో రూ.4 లక్షలు దాటింది.కారణాలు ఇవే..ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై ఆందోళనల క్రమంలో గత వారంలో బంగారం ధరలు 0.81 శాతం తగ్గాయి. అమెరికా-ఇరాన్ మధ్య చర్చల్లో పురోగతి లేకపోవడం, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల కోతలపై అంచనాలను తగ్గించడం పసిడిపై ఒత్తిడి పడింది. ఇక ముడి చమురు ధరలు పెరగడం, డాలర్ బలపడటంతో బంగారం ధరలు తగ్గుతున్నాయి. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు ప్రారంభమైన దగ్గర నుంచి ధరలు 14 శఆతం పడిపోయాయి. ఇక హర్మూజ్ జలసంధి ఆందోళనలు కొనసాగడం, చమురు సరఫరాలో అంతరాయాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల క్రమంలో పసిడి ధరలు తీవ్రమైన హెచ్చుతగ్గులకు లోనవుతోంది.




# జగిత్యాల, దావన్ పెల్లి బస్సు పునః ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 2 జగిత్యాల నుండి కిష్టంపేట, రాయికల్, ధావన్ పల్లి వరకు ఆర్టీసీ అధికారుల సహకారంతో బస్సు ప్రారంభించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాల క్రితం బంద్ అయినటువంటి బస్సు శనివారం రోజున పున ప్రారంభించడం జరిగింది. ఇట్టి బస్సు ప్రారంభం పట్ల వస్తాపూర్, ధర్మాజీపేట, ధావన్ పల్లి, కట్కాపూర్, కైరిగూడెం, హోలియా నాయక్ తండ, తట్లవాయి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసినారు. ఈ బస్సు రావడంతో కట్కాపూర్ గ్రామంలో ఉన్న మహిళలు, గ్రామస్తులు అందరు కలిసి పడాల పూర్ణిమ తిరుపతి సర్పంచ్ ఎక్స్ ఎంపీపీ ఆధ్వర్యంలో బస్సు పూజ చేసి ప్రారంభించడం జరిగింది. బస్సు పున ప్రారంభించిన అధికారులకు పడాల పూర్ణిమ తిరుపతి, ఇట్టి గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎం.ఎల్.ఏ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 2

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన నాయకులు బొంతల ఆదిరెడ్డి తల్లి బొంతల భూమక్క ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కోల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి, సర్పంచ్ ఆకుల అంజాగౌడ్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ లు సిరిపురపు సత్తయ్య, తంగేళ్ల రమేష్, జానా స్వరూప గోపి, నాయకులు వంగరి సురేష్, వెంకన్న, శరత్, శేఖర్ సత్తయ్య, నాయకులు తదితరులు ఉన్నారు.



# ఇటిక్యాల లో జరిగే హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 2హిందూ సమ్మేళన సమితి ఇటిక్యాల శాఖ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కరపత్రం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, విడిసి చైర్మన్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు, హిందూ బంధువులు, ప్రజలు, హిందూ సమ్మేళన సమితి బాధ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇటిక్యాల గడి ఆవరణలో మే-5 మంగవవారం సాయంత్రం 06.00 గంటల నుండి రాత్రి 09.00 గంటల వరకు ఆధ్యాత్మిక మహోత్సవం కార్యక్రమం జరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంటింటి నుండి ప్రతీ మహిళామూర్తి మంగళహారతులతో రావాలని మంగళహారతులతో వచ్చిన వారికి శ్రీగోమాతా ప్రతిమలు అందజేసి వేదపండితుల చేత గోపూజ చేయించడం జరుగుతుందని, భజన, సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం వుంటుందని ఈ కార్యక్రమాలలో పాల్గొనే వారి యొక్క సకల గ్రహదోషాలు, భూతప్రేత పిశాచాలు, నరదిష్ఠీ తొలగిపోయి సర్వసంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. శ్రీశ్రీశ్రీ జగన్నాథ విష్ణువర్ధనాచార్యులు ఉభయ వేదాంత పండితులు గారిచే అనుగ్రహ భాషణం ఉంటుందని, ప్రధాన వక్త డాక్టర్ సాయిమధూకర్ జిల్లా సహకార్యవాహ్ బౌద్ధిక్ వుంటుందని అన్నారు. వచ్చే మంగవవారం రోజున అందరు తమ తమ ఇండ్లలో అలుకు చల్లుకుని మహిళలు మంగళ హారతులతో రావాలని అన్నారు.




# ఇంటింటికి కుటుంబ వివరాల సేకరణకు శ్రీకారం

### .....ప్రభుత్వ పథకాల లక్ష్య సాధనకు కీలక అడుగు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 2: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేందుకు "ఇంటింటికి కుటుంబ వివరాల సేకరణ" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించి, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను నేరుగా అందించాలనే లక్ష్యంతో అధికారులు కృషి చేస్తున్నారు. ఈ సర్వేలో కుటుంబ సభ్యుల సంఖ్య, ఆదాయం, విద్య, ఉపాధి, ఆరోగ్య పరిస్థితులు, గృహ పరిస్థితులు వంటి ముఖ్య అంశాలను నమోదు చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, గ్రామాలు మరియు పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు.అధికారుల ప్రకారం, ఈ సమాచారం ఆధారంగా పథకాల అమలులో పారదర్శకత పెరగడంతో పాటు, లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా అర్హులైన పేద కుటుంబాలు ప్రభుత్వ సహాయం పొందేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ప్రజలు ఈ సర్వేకు సహకరించాలని, సరైన మరియు నిజమైన వివరాలు ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, ప్రజల వ్యక్తిగత సమాచారం భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతమైతే, భవిష్యత్తులో సంక్షేమ పథకాల అమలు మరింత వేగవంతం అవుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# అబ్బాయిల్ని పెంచడం ఎలా?

అమ్మాయిల్ని మాత్రమే కాదు, అబ్బాయిల్ని కూడా ఆత్మ విశ్వాసంతో, స్వేచ్ఛగా పెంచడం సవాలుతో కూడిన వ్యవహారమే అంటారు ప్రముఖ నటి నందితా దాస్. పుట్టినప్పటి నుంచి ఎనిమిదేండ్లు వచ్చే వరకు తన కొడుకుతో అనుభవాలను క్రోడీకరిస్తూ 'రైజింగ్ స్టార్స్' అనే పుస్తకంలో ఓ వ్యాసం రాశారు నందిత. ఇందులో బాలీవుడ్ అమ్మలు పిల్లల్ని పెంచడంలో ఉన్న సవాళ్లను చర్చించారు. "దురదృష్టవశాత్తూ మన సామాజిక నిర్మాణమే లైంగిక వివక్షను ప్రోత్సహించేలా ఉంది. బొమ్మల దుకాణాల్లోకి వెళ్తే పాపలకు, బాబులకు వేర్వేరు సెక్షన్లు ఉంటాయి. ఏ కారణంతో అయినా అబ్బాయి ఏడిస్తే.. 'అమ్మాయిలా ఏంటా కన్నీళ్లు?' అని తిట్టేస్తారు. అమ్మాయి కాస్త నిర్లక్ష్యంగా కనిపిస్తే.. 'మగరాయుడిలా ఉండొద్దు' అని తలంటుతారు. దీనికి పరిష్కారంగా.. పిల్లలకు జెండర్ సెన్సిటివిటీని పరిచయం చేయాలి. అబ్బాయిలతోనూ ఇంటి పని చేయించాలి. దీనివల్ల అమ్మాయిల్ని గౌరవించడం అలవాటు అవుతుంది. పెద్దయ్యాక పనిలో జీవితభాగస్వామికి సాయపడతారు. అనుబంధాలు బలపడతాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే పిల్లల్లో సమతూకం ఏర్పడుతుంది. పిల్లలకు పర్యవేక్షణతో కూడిన స్వేచ్ఛ ఇవ్వడమే మేలు" అంటారు నందిత తన వ్యాసంలో.




# 'కరకరలాడే బిస్కెట్లు' ఇక మీ సొంతం!



'మనం తినేవాటిలో అనేక పదార్థాలుంటాయి. అందులో మెత్తవైనా ఉండొచ్చు, గట్టివిగానూ ఉండొచ్చు. అయితే అప్పడాలు, బిస్కెట్లలో చాలామటుకు కరకరలాడే వాటినే ఇష్టపడుతుంటాం. బిస్కెట్లను తీసుకున్నట్లయితే వీటిలో కూడా చాలా రకాలుంటాయి. మనకు ఇష్టమైనటువంటి కొన్ని రకాల బిస్కెట్లలో ఈ కరకరలాడే బిస్కెట్లు తోడైతే ఆ రుచి, అనుభూతియే వేరు. మరెందుకు ఆలస్యం వాటిని గురించి ఇప్పుడు తెలుసుకుందాం!'

## కరకరలాడాలంటే..

బిస్కెట్లు మెత్తగా అవ్వకుండా కరకరలాడాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి! ప్లాస్టిక్, అల్యుమినియం డబ్బాలు, గాజు పాత్రల్లో బిస్కెట్లు, కుకీలను నిల్వచేయాలి. గాలి చొరబడకుండా పెడితే ఎక్కువరోజులపాటు క్రిస్పీగా ఉంటాయి. డబ్బాల్లో నిల్వచేసేటప్పుడు అడుగు భాగంలో రెండుమూడు వరుసల్లో టిష్యుపేపర్లు వేసి తరువాత బిస్కెట్లు పెట్టాలి. బిస్కెట్లపైన మరో రెండు వరుసల్లో టిష్యూపేపర్లు వేసి పైన బిస్కెట్లు పెట్టాలి. ఇలా నిండుగా పెట్టి గాలిచొరబడకుండా మూత పెట్టాలి. జిప్‌లాక్ పౌచ్‌లలో నిల్వచేస్తే కూడా కుకీలు తాజాగా ఉంటాయి. గాలి చొరబడని డబ్బాలు, జిప్‌లాక్ పౌచ్‌లను రిఫ్రిజిరేటర్‌లో పెడితే మరిన్ని రోజులు బిస్కెట్లు తాజాగా ఉంటాయి. అనుకో కుండా సరిగా నిల్వచేయనప్పుడు మెత్తబడిన కుకీలను అవెన్ లేదా ఎయిర్‌ఫ్రైయర్‌లో ఉంచి వేడిచేస్తే మళ్లీ క్రిస్పీగా మారతాయి, వీటిని కూడా నిల్వచేసుకోవచ్చు.



# టమాటాలు ఫ్రిజ్‌లో పెడుతున్నారా?


సాధారణంగా టమాటాలు ఎక్కువ రోజులు నిల్వ ఉండవు. ఫ్రిజ్‌లో పెడితే కనీసం ఓ వారం అయినా వాడుకోవచ్చు. అందులో అయితే కనీసం నాలుగురోజుల వరకు పాడవ్వకుండా కాపాడుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే ఇలా ఫ్రిజ్‌లో పెట్టడం అస్సలు మంచిది కాదంటున్నారు శాస్త్రవేత్తలు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫ్రిజ్‌లో పెట్టొదని హెచ్చరిస్తున్నారు కూడా. ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఏం జరుగుతుందో దాని వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో సవివరంగా వెల్లడించారు.

**ఎందుకు పెట్టకూడదంటే..**

ఫ్రిజ్‌లో పెడితే టమాటాలు ముందుగా వాటికుండే సహజసిద్ధమైన రుచిని కోల్పోతాయని చెబుతున్నారు పరిశోధకులు. 39 డిగ్రీల చల్లటి ఉష్ణోగ్రతలో ఉన్న టమాటాల్లో వాటికి సహజంగా ఉండే వాసన ఎలా కోల్పోతుంది పరిశోధనలో వెల్లడైంది. ఒకటి రెండు రోజులు ఫ్రిజ్‌లో ఉంటే పర్లేదు గానీ చాలా రోజులు ఫ్రిజ్‌లో ఉంటే మాత్రం టమాటకు ఉన్న సహజ లక్షణం కోల్పోతుందని చెప్పారు. అలాగే దాని డీఎన్ఏ మిథైల్ సంశ్లేషణలో మార్పులు వస్తాయని అన్నారు. మిథైలేషన్ అనేది మిథైల్ సమూహంగా పిలిచే అణువుల సమూహం. జీవి డీఎన్ఏకి అనుగుణంగా పనితీరును మార్చే ప్రక్రియ ఇది కీలకం. జన్యు వ్యక్తీకరణను నియంత్రించడంలో మిథైలేషన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది సక్రమంగా లేకపోతే అసాధారణ వ్యాధుల వచ్చేందుకు దారితీస్తుంది. ఎప్పుడైతే సుదీర్ఘ కాలం రిఫ్రిజిరేటర్‌లో టమోటాలు ఉంచుతామో వాటి లోపల ఉన్న జెల్లీ విరిగిపోతుంది. దీని కారణంగా ఇది మృదువుగా మారుతుంది. ఒకరకంగా చెప్పాలంటే లోపలంతా జ్యూసీగా అయిపోతుంది. దీన్ని ఆహారంగా తీసుకోవడం అంత మంచిది కాదు. టమాటాలు పండినప్పుడు ఇథిలిన్‌ను విడుదల చేస్తాయి. ఐతే ఫ్రిజ్‌లోని చల్లదనం కారణంగా టమాటాల్లో ఇథిలిన్ ఉత్పత్తిని నిలిచిపోతుంది.. దీంతో టమాటాలు రుచిని కోల్పోయి పుల్లగా మారిపోతాయి. అందువల్ల వాటిని ఎల్లప్పుడూ గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడమే మంచిది. టమాటాలు పండినప్పుడు ఇథిలిన్‌ను విడుదల చేస్తాయి. ఐతే రిఫ్రిజిరేటర్‌లోని చల్లదనం ఈ ఇథిలీన్ ఉత్పత్తిని నిలిపేస్తుంది. ఇది టమోటాలు రుచిని కోల్పోవడానికి లేదా పుల్లగా మారడానికి కారణమవుతుంది. కాబట్టి టమోటాలు ఎల్లప్పుడూ గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడమే మంచిదని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. సుదీర్ఘకాలం ఫ్రిజ్‌లో ఉన్న టమాటాలు విషంతో సమానమని వాడకపోవడమే మంచిదని చెబుతున్నారు. కాగా, తాము ప్రస్తుతం చల్లదనంలో కూడా టమాటాలు రుచిని కోలపోకుండా ఉండేలా పలు పరిశోధనలు చేస్తున్నట్లు వెల్లడించారు శాస్త్రవేత్తలు.



# కడిగిపారేద్దాం!



కూరగాయలు, పండ్లకు అంటిన పురుగు మందులను వదిలించేందుకు రకరకాల యంత్రాలు మార్కెట్‌లోకి వస్తున్నాయి. నిజానికి, నీటితోనే 90 శాతం శుభ్రత సాధ్యం.

కూరగాయలకు అంటిన రసాయనాలను శుభ్రం చేయడానికి ఓ చిట్కా ఉంది. ఒక గిన్నె నీటిలో నిమ్మరసం, సోడా, ఆపిల్ సిడార్ వెనెగర్ కలపాలి. ఆ ద్రవాన్ని కూరల మీద చల్లి ఐదారు నిమిషాల తర్వాత నీటితో కడిగేస్తే చాలా ప్రయోజనం ఉంటుంది. కూరగాయల పైన తొక్క తీసేయాలి అనుకున్నప్పుడు వాటిని కడగాల్సిన పన్లేదు అని చాలామంది అభిప్రాయం. తొక్క తీసేటప్పుడు వాటికి ఉన్న సూక్ష్మక్రిములు కూరగాయల మీద పరుచుకునే ప్రమాదం ఉంది. కాబట్టి తొక్క తీసేముందు కూడా కడగాల్సిందే. ఇంట్లో పెంచుకున్న, ఆర్గానిక్ పద్ధతిలో పండించిన కూరగాయలపై పురుగుమందులు లేకపోవచ్చు. కానీ బ్యాక్టీరియా తిష్ఠవేసే ప్రమాదం లేకపోలేదు. వాటినీ శుభ్రం చేయాల్సిందే. చాలామంది కూరగాయల్ని ఇంటికి తెచ్చుకున్న వెంటనే శుభ్రం చేసి సంతృప్తి పడిపోతారు. కానీ వాడేలోపు%ా% వాటి మీద బ్యాక్టీరియా చేరే అవకాశం ఉంది. కాబట్టి ప్రతీ కూరగాయనూ వాడేముందు మళ్లీ కడగాలి. కూరగాయలో కొంతభాగం పాడైతే%ా% అంతవరకూ తుంచేసి వండుకోవడం మనకు అలవాటు. ఇదేమంత మంచి పద్ధతి కాదు. అలాంటివాటిని పారేయడమే మేలు. చాలామందికి పచ్చికూరగాయలు తినడం అలవాటు. శుభ్రంగా కడిగిన తర్వాత కూడా మిగిలిపోయే బ్యాక్టీరియాతో అసలుకే మోసం రావచ్చు. కాబట్టి డైటీషియన్‌ను సంప్రదించి ఏ పచ్చి కూరగాయల్ని ఎలా తినాలో తెలుసుకోవాలి. వాటినే ఆరగించాలి. నిజానికి కొన్నిటిని పచ్చిగా తినడం ఆరోగ్యకరం కాదని కూడా చెబుతారు.

# మేటి మహిళ.. టేలర్ స్విఫ్ట్



టైమ్ మ్యాగజైన్ ముఖచిత్రంగా కనిపించడమే ఓ జీవితకాల విజయం, అతిగొప్ప అనుభవం. అదనంగా 'ఈ ఏటి మేటి వ్యక్తి'గా గుర్తిస్తే.. చెప్పేదేముంది? ఆ అరుదైన ఖ్యాతిని దక్కించుకున్నారు ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్. తన పన్నెండో ఏట అనుకోకుండా సంగీత ప్రపంచంలో అడుగుపెట్టిన టేలర్%ా% ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. ఆమె గాత్రానికి లోకమంతా దాసోహమంది. అందుకు తాజా సాక్ష్యం.. టేలర్ ఈ ఏడాది మొదలుపెట్టిన 'ఎరాస్ టూర్'. ఈ యాత్రలో అడ్వాన్స్ టికెట్లే 100 మిలియన్ డాలర్లను సంపాదించి పెట్టాయి. టేలర్‌ను 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా గుర్తిస్తూ రాసిన వ్యాసంలో టైమ్ పత్రిక 'తన చరిత్రను తానే లిఖించుకున్న అరుదైన వ్యక్తి టేలర్' అని కీర్తించింది. 'ఎరాస్ టూర్' సాధారణ కచేరీ కాదు. కొన్ని గంటల పాటు ప్రేక్షకులకు ఏకబిగిన ఆటపాటలను, వినోదాన్ని అందిస్తుంది. ఈ తరహా ప్రదర్శనను 'కాన్సర్ట్ ఫిల్మ్' అంటారు.